


# నంది పురస్కారం అందుకున్న డా. వేణుగోపాలకృష్ణకి సన్మానం

వాయిస్ టుడే ప్రతినిధి ఖానాపూర్ ఏప్రిల్ 17: నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డా. వేణుగోపాలకృష్ణ దర్శకత్వం వహించి, నటించిన ప్రేమతో నాన్న లఘు చిత్రానికి నంది పురస్కారం లభించింది. ఉత్తమ చిత్రం,గా ప్రేమతో నాన్న ఉత్తమ దర్శకునిగా డా. వేణుగోపాలకృష్ణ ఉత్తమ నటిగా సుహాసిని నంది పురస్కారాలు పొందిన నేపథ్యంలో డా. వేణుగోపాలకృష్ణ ని ఘనంగా సన్మానించారు. ఆదిలాబాద్, ఉట్నూర్, ఖానాపూర్, సూపరి%శీ%టెన్ డెంట్‌గా డా. వేణుగోపాలకృష్ణ ఇప్పటికే ఉత్తమ వైద్యాధికారిగా పలు జాతీయ రాష్ట్ర, జిల్లా, స్థాయి పురస్కా కారాలు, అవార్డులు పొందారు. శ్రీ రామ నవమి సందర్బంగా మస్కాపూర్ శ్రీసీతా రామాలయం లో కళ్యాణం తర్వాత ఆలయ కమిటి సభ్యులు అడిదల మల్లేశం.. ది. భీమయ్య.. ఎంపీటీసీ స్వప్న గజేందర్ మాజీ సర్పంచ్ మహేందర్.. అద్వకేట్ శివ.. అడిదెల మహిపాల్.. మధు.. బూసి నరేందర్..అంబటి ప్రభాకర్.. వెంకటేశ్వర రావు లక్ష్మణ్.. రాము తదితరులు డా. వేణుగోపాలకృష్ణ నీలిమ దంపతులను..వారి మాతృ మూర్తి.. మాజీ సర్పంచ్ నాగదేవి మల్లయ్య లను ఘనంగా సన్మానించి, అభినందించారు.

## కోదండ రామాలయంలో... ఘనంగా సీతారామచంద్రుల కళ్యాణం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ దంపతులు



మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయ దేవస్థానంలో బుధవారం శ్రీరామనవమి పర్వదినాని పురస్కరించుకోని ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సతీమణి శివాణి రెడ్డి లు హాజరై సీతారామచంద్రుల కళ్యాణ వేడుకలో పాల్గోన్నారు.



## కళ్యాణం కమనీయం రాములవారి పరిణయం

వాయిస్ టుడే/ సిద్దిపేట జిల్లా / మర్కుక్ / ఏప్రిల్ 17 : ఎర్రవల్లి గ్రామంలో హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో 47వ శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఉత్సవ విగ్రహాలను ఎదుర్కోల్లు నిర్వహించి, అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం మహ అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఆంజనేయ స్వామికి మకర తోరణం బహుకరణ**

గ్రామానికి చెందిన అమ్మనగారి అశోక్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి,ఎగుమామిడి నర్సింహారెడ్డి లు ఆంజనేయ స్వామి కి వెండి మకర తోరణం సమర్పించడం జరిగింది.స్వామి వారి కృప ఎల్లప్పుడు అందరిపైన ఉండాలని ఈ సందర్బంగా వారు తెలిపారు.



## 25కోట్ల లిఖిత రామ నామాలతో శ్రీరామునికి అభిషేకం

### రామనామమే శాశ్వతం: రామకోటి రామరాజు

వాయిస్ టుడే/ సిద్దిపేట జిల్లా/ గజ్వేల్ / ఏప్రిల్ 17: శ్రీరామనవమిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో 25కోట్ల లిఖిత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేక అభిషేకాలు అద్దాల మందిరం వద్ద సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారు నిర్వహించారు. బజనలతో సేవించుకున్నారు. రామనామ స్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుంది. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించడానికి కొంత సమయం కేటాయించు కోవాలన్నారు.

## పాములపర్తి గ్రామంలో కరెంట్ షాక్ తో యువకుడు మృతి



వాయిస్ టుడే/ సిద్దిపేట జిల్లా/ మర్కుపు మండల్ / ఏప్రిల్ 17: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో బుధవారం ఉదయం 9:30 గంటలకు లెంకల సాయిలు పెద్ద కుమారుడు లెంకల భాను ప్రసాద్ (23) కరెంట్ షాక్ తో మృతి చెందాడు.ఇంటివద్ద సంపు మోటరు రిపేర్ చేస్తుండగా ఒక్కసారిగా కరెంటు షాక్ తగిలి కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు.యువకుని మృతితో పాములపర్తిలో విషాదఛాయలు అలుముకున్నాయి. కళ్ళముందే కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు గ్రామ ప్రజలను కలచివేశాయి.

# శ్రీ రాముడు ఆదర్శనీయుడు

### శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి దంపతులు



వాయిస్ టుడే / సిద్దిపేట జిల్లా/ గజ్వేల్/ ఏప్రిల్ 17: ప్రజల కష్ట సుఖాలే పరమార్ధంగా, పితృవాక్య పాలన చేసిన శ్రీరాముని జీవితం ఆదర్శనీయుమని మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి పేర్కొన్నారు.. శ్రీ రామ నవమి ఉత్సవాలను పురస్కరించుకుని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి వెంకట్రామరెడ్డి-ప్రణీత రెడ్డి దంపతులు ఉత్సవాల్లో పాల్గొన్నారు..గజ్వేల్ పట్టణంలోని శ్రీ కృష్ణ దేవాలయం, సత్యసాయి మందిరం, దిలాల్ పూర్ లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయం, నల్లవాగు హనుమాన్ దేవాలయం, పిడిచేడ్ లోని పోచమ్మ దేవాలయం లో, జగదేవ్ పూర్ మండలంలోని జంగంరెడ్డి పల్లి లోని రామునిబండలో, కుకునూర్ పల్లి మండలంలోని చిన్న కిష్టాపూర్ లో జరిగిన సీతా రాముల కల్యాణోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటే మాట,, ఒకటే బాణం , ఏక పత్ని వ్రతుడైన శ్రీరాముడు జీవితాంతం ధర్మాన్ని నమ్ముకున్నాడన్నారు.., ధర్మం కోసమే యుద్ధం చేశాడు, ధర్మయుద్ధంలో విజయం సాధించాడన్నారు..

మానవ అవతారం ఎత్తిన శ్రీరాముడు నడిచిన దారి, నమ్ముకున్న ధర్మం, ఆయన గుణగణాలతో మహా విష్ణువు ఏడవ అవతారంగా ప్రసిద్ధి చెందాడన్నారు.. పితృ వాక్య పరిపాలనకు తండ్రి దశరథుడి మాటకు కట్టుబడి శ్రీ రాముడు అయోధ్య రాజ్యాన్ని వదిలి అరణ్యవాసం వెల్లారని, ఆస్తులు, అధికారం, రాజభోగాలు ముఖ్యం కాదు, విలువలే ప్రధానమని ఆయన జీవితం చాటుతుందన్నారు...శ్రీరాముడు తన రాజ్యంలోని ప్రజలను తన కన్నబిడ్డల్లా, తన కంటిపాపల్లాగా చూసుకున్నాడని, వారి శ్రేయస్సు కంటే తన వ్యక్తిగత జీవితం, తన ఆనందం గురించి ఎప్పుడూ ఆలోచించలేదన్నారు..అందుకే శ్రీ రామరాజ్యం కావాలని ప్రజలు కోరుకుంటారన్నారు..

శ్రీ రాముని బాటలో ప్రజలంతా సాగాలని కోరారు..సీతా రాముల ఆశీస్సులతో..మెదక్ నియోజకవర్గంలోని ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆయన కోరుకున్నారు..ఈసందర్భంగా వెంకట్రామరెడ్డి-ప్రణీత రెడ్డిలను, వంటేరు ప్రతాప్ రెడ్డిలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గజ్వేల్ లోమున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి- ప్రణీత రెడ్డి దంపతులను సన్మానించారు.. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాబీ వంటేరు యాదవ రెడ్డి, జడ్పీటీసీ పంగ మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవం

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ఏప్రిల్ 17) నవాబు పెట్ మండలం పరిధిలో ఉన్న తిమ్మాయపల్లి గ్రామంలో శ్రీశ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మీనాక్షి బుధవారం తిమ్మాయపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు అనంతరం కార్యక్రమంలో గ్రామ మహిళ అధ్యక్షులు సరిత, లక్ష్మమ్మ, గ్రామ అధ్యక్షులు, శ్రీనివాస్ యాదవ్, రవి యాదవ్, మరియు గ్రామస్తులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల వారి కళ్యాణ అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు



## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**

**మధిర రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం**

మధిర ఏప్రిల్ 17:( వాయిస్ టుడే ప్రతినిధి) సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా పచ్చని తోరణాలు నడుమ వేదమంత్రోచ్చారణాల మధ్య స్వామి వారు అమ్మవారు పాణిగ్రహం గావించినారు. వేలాది మంది భక్తుల రామనామ స్మరణలతో మంగళ వాయిద్యములతో పూర్తి భక్తి ఆధ్యాత్మికత శోభతో నయనానందకరంగా కళ్యాణ మహోత్సవం ముగిసినది. ఉదయం 11 59 నిమిషాలకు అభిజిత్ సమూహూర్తంలో స్వామివారి కళ్యాణం శాస్త్రోత్సకంగా నిర్వహించినారు. బ్రహ్మోత్సవంలో దేవాలయ అర్చక స్వాములు శ్రీమాన్ శేషచార్యులు, నారాయణ,వారి ఆధ్వర్యంలో శాస్త్రోస్తకంగా కళ్యాణ క్రతువును అధ్యంతం రక్తి కట్టేలా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వేలాదిగా పాల్గొని కళ్యాణాన్ని తిలకించి పరమానంద భరితులైనారు. మధిర పరిసర ప్రాంతంలో నుండి విశేషముగా తరలివచ్చిన భక్తులకు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ జరిగినది. భక్తులకు ప్రసాదముల వితరణతో పాటు విశేషముగా అన్నదానం నిర్వహించారు.

## కామారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికలు....



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 17 వాయిస్ టుడే: కామారెడ్డి రూరల్ బిఆర్ఎస్ పార్టీ గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరికకు ఆసన్నమైంది అందులో భాగంగా బుధవారం అంజయ్య,గర్గుల్ మాజీ సర్పంచ్ రవితేజ గౌడ్ తన అనుచరులు 50 మందితో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుంది, రాబోయే రోజుల్లో పార్లమెంటు స్థానం జహీరాబాద్ కైవసం చేసుకోవడం కోసం అందరూ ఒక్కతాటిపై ఉండి కష్టపడాలన్నారు.పది సంవత్సరాల తర్వాత కేసీఆర్ పొలం బాట పట్టి రైతుల వద్దకు వెళ్లేలా చేసిన ఘనత కాంగ్రెస్ కార్యకర్తలకు దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 7న ఏర్పడింది. డిసెంబర్ నెల చలికాలం. మరీ వర్షాలు ఎప్పుడు పడ్డాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కాకముందే కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చిందని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు.గత సంవత్సరం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాలు తక్కువ పడడం వల్లనే నీటి సమస్యలు తలెత్తుతున్నాయి. గత ఏడాది వర్షాకాలం సమయంలో అధికారంలో ఉన్నది కేసీఆర్ ప్రభుత్వమే కదా, మరి కాంగ్రెస్ వస్తే కరువు వచ్చిందని ఎలా అంటున్నారు.గత ప్రభుత్వం రైతుబంధు రైతుల ఖాతాలో వేయడానికి 10 నెలల సమయం తీసుకున్నారు.64 లక్షల 75 వేల రైతులకు రైతుబంధు వారి అకౌంట్లో వేయడం జరిగింది. రైతుబంధు పొందే మొత్తం రైతుల సంఖ్య 69 లక్షలు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేయలేదని బద్నాం చేసి ఎన్నికల్లో లాభ పడదామని చూస్తున్నారు.కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బకు బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ అభ్యర్థులు దొరకడం కరువయ్యారు.దేశంలో కూడా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారు ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. అందరికీ సమానత్వ పరిపాలన అందుతుందని అన్నారు.